COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 16.03.2016

# రాష్ట్ర వర్తక బంద్‌కు సిపియం సంఘీభావం

చిల్లర వర్తకాన్ని దెబ్బదీసే పన్నుల పెంపు విధానం బడ్జెట్ ప్రతిపాదనలో ఉండడంతో మార్చి17న వ్యాపార వర్గాలు నిర్వహిస్తున్న రాష్ట్ర వర్తక బంద్‌కు బారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ సంఘీభావం తెలుపుతుంది.

పన్నుల రాబడిని పెంచుకోవడానికి స్థానికంగా సరుకులు అమ్మినా వే-బిల్లు కంప్యూటర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలనే నిబంధన విధించారు. దీనివల్ల పాన్‌షాపు, కిరాణాషాపు వాళ్ళు కూడా కంప్యూటర్, ఇంటర్నెట్, ప్రింటర్ పెట్టుకోవాలి. ఇది చిల్లర వ్యాపారుల వ్యాపారానికి ఆటంకం కలిగిస్తుంది. ఆర్థిక భారంగా మారుతుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బంగారం వర్తకంపై ఒక శాతం సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని విధించింది. దీనివల్ల చిన్న షాపులు వారి లాభాలను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ నేపథ్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇచ్చిన వర్తక బంద్ సహేతుకం. ప్రభుత్వం వెంటనే స్పందించి చిల్లర వర్తకాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి